# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 423 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్,ఆదివారం.27.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి







## ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోంది సైన్యం కీలక ప్రకటన



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉందని, మన జవాన్లు ఏడాది పొడవునా అత్యంత అప్రమత్తంగా ఉండాలని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్(సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు.సుబ్రోతో పార్కులో జరిగిన ఓ రక్షణ సెమినార్లో పాల్గొన్న ఆయన ఆపరేషన్ సిందూర్ సహా భవిష్యత్తు సైనిక సన్నద్ధతపై పలు కీలకవ్యాఖ్యలు చేశారు.

## ఆగస్టు 1 నుంచి అమల్లోకి మరో కొత్త పథకం



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

ఉద్యోగాల కల్పనకు కేంద్రం పీఎం వికసిత్ భారత్ రోజ్ గార్ యోజన పేరుతో కొత్త పథకాన్ని ఆవిష్కరించింది. రెండేళ్లలో 3.5 కోట్ల ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆగస్టు 1 నుంచి అమలయ్యే పథకం కోసం ?99,446 కోట్లు కేటాయించనున్నారు. ఉద్యోగాలు సృష్టించే సంస్థలకు ఈ పథకంతో లబ్ధి చేకూరనుంది. తొలిసారి ఉద్యోగం పొందిన ఈపీఎఫ్ఓ ఖాతాదారులకు రూ.15వేలు చెల్లించనుంది. సంస్థలకు ఉద్యోగానికి రూ.3వేల చొప్పున ఇవ్వనుంది.

## దటీజ్ రేవంత్ రాజకీయం అలా చేస్తారంతే!

ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26



రేవంత్ రెడ్డిని రాజకీయంలో గెలవడం అంత ఈజీ కాదని చాలా సింపుల్ గా మరోసారి నిరూపించారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆయనపై అసంతృప్తితో ఉందని.. బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని.. ఫోటోలు కూడా దిగడం లేదని .. పలుకుబడి అంతా పోయిందని సంబరపడిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీని కొంత మంది రేవంత్ వ్యతిరేకులు కూడా అదే అనుకుంటున్నారు. ఇటీవల రేవంత్ ను మార్చడానికి హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేసిందన్న ప్రచారమూ జరిగింది. కానీ అవన్నీ రాజకీయంలో భాగమేనని .. రేవంత్ పట్టు ఏ మాత్రం తగ్గదని.. తగ్గకుండా చూసుకుంటారని మరోసారి నిరూపించుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను రాహుల్ గాంధీ అద్భుతంగా చూస్తున్నారు. ఈ క్రెడిట్ అంతా రేవంత్ రెడ్డికే ఇచ్చారు. రేవంత్ రెడ్డితో సమావేశానికి రాహుల్ ఇష్టడటం లేదని బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారు. కానీ ఢిల్లీలో జరిగింది వేరు. అదే సమయంలో రేవంత్ రెడ్డి తన విధేయతా ప్రదర్శనకు ఏ మాత్రం తగ్గలేదు. రాహుల్, ప్రియాంక ల ముందు తనకు సోనియాపై ఉన్న విధేయతను చూపించారు. ఆమె నుంచి వచ్చిన లేఖ తనకు ఆస్కార్, నోబెల్ కంటే ఎక్కువ అని.. చెప్పి వారి మనసుల్ని గెల్చుకున్నారు. తర్వాత రేవంత్ కు..రాహుల్ ప్రత్యేకంగా లేచి నిలబడి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారు. ఆయనకు పాలనా పరంగా బాధ్యతలు ఉంటాయి. కేంద్రం నుంచి సహకారం అవసరం. అందు కోసం కేంద్రంతో ఆయన సంప్రదింపులు ఎక్కువగానే ఉన్నాయి. ఇతర కాంగ్రెస్ ముఖ్యమంత్రుల కంటే చాలా ఎక్కువగా కేంద్ర మంత్రుల్ని కలుస్తున్నారు. పాలనా పరంగా%ా% కేంద్రంపై చేస్తున్న ఆరోపణలు తక్కువ. రాజకీయంగా మాత్రం బీజేపీని వదిలి పెట్టడం లేదు. అయినా పాలనా పరంగా చొరవ తీసుకుంటూ ఉండటంతో ఆయన బీజేపీ దారిలోకి వెళ్తున్నారని ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్నారు.

కానీ ఏం చేసినా..దాన్ని సరైన విధంగా మలచుకోవడం ఎలాగో తనకు తెలుసని రేవంత్ నిరూపించారు. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గిపోయిందని.. ఆశలు పెట్టుకున్న వారు ఇక.. ఆశలు వదిలేసుకుని రేవంత్ దారిలో నడిస్తే.. వారికి రాజకీయ భవిష్యత్ ఉంటుందన్న సంకేతాలు ఇచ్చేశారు. అందుకే దటీజ్ రేవంత్


## కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ.. అమర జవాన్లకు నివాళులు అర్పించారు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

నాటి యుద్ధంలో పాక్‌పై విజయం కోసం జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రధాని, రాష్ట్రపతితో పాటు త్రివిధ దళాధిపతులు కూడా అమర జవాన్‌లకు నివాళులు అర్పించారు. మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన వీర జవాన్‌లకు తాను నివాళులు అర్పిస్తున్నానని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్ వేదికగా స్పందించారు. దేశ సైనికుల ధైర్యసాహసాలు, సడలని పట్టుదలకు ఈ రోజు చిహ్నమని వ్యాఖ్యానించారు. వారి త్యాగాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కూడా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత మాత బిడ్డల ధైర్యసాహసాలు, త్యాగాలను ఈ రోజు గుర్తుకు తెస్తోందని అన్నారు. భారత్ సగర్వంగా తలెత్తుకునేలా జవాన్‌లు తమ జీవితాలను అంకితం చేశారని వ్యాఖ్యానించారు. 1999లో పాక్‌పై యుద్ధంలో విజయాన్ని, అమర జవానుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఏటా జులై 26న భారత్‌లో కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే 1999 మేలో పాక్ సైనికులు ఉగ్రవాదుల వేషాల్లో భారత్‌లోకి చొరబడ్డారు. కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన భూభాగాలను తమ ఆధీనంలోకి తెచ్చుకున్నారు. పాక్ ఆట కట్టించేందుకు భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. కఠిన వాతావరణ పరిస్థితులకు ఎదురు నిలిచిన భారత జవాన్ల అద్భుత పోరాట పటిమతో పాక్ సైనికులను తరిమి కొట్టి భారత్ భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకున్నారు. దాదాపు రెండు నెలల పాటు ఈ ఆపరేషన్ సాగింది. విజయం సాధించామని భారత్ జులై 26న అధికారికంగా ప్రకటించింది. ఇక ఈ ఆపరేషన్ సందర్భంగా 527 మంది సైనికులు దేశం కోసం ప్రాణత్యాగం చేశారు.

## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం!



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు, ప్రమాణ స్వీకారం చేశారు.బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, శనివారం ఉదయం 11:30 గంటలకు అశోక్ గజపతిరాజుతో ప్రమాణం చేయించారు. రాజ్ భవన్ బంగ్లా దర్బార్ హాల్లో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇటీవల దేశంలోని పలు రాష్ట్రాలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము,కొత్త గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఏపీకి చెందిన టీడీపీ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు,ను గోవా గవర్నర్ గా నియమించారు. దీంతో ఆయన ఈ రోజు ఉదయం గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలుపు తుండగా.. సీఎం చంద్రబాబు నాయుడు తన ఎక్స్ ఖాతాలో ఆసక్తి కరమైన ట్వీట్ చేశారు. ఈ నూతన బాధ్యతలను చేపట్టిన అశోక్ గజపతి రాజు,అంకితభావంతో, నిష్పక్షపాతంగా నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ మరోసారి శుభాభినందనలు తెలుపుతున్నాను అని రాసుకొచ్చారు



# డఫోడిల్స్ పాఠశాలలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు

**జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం**

**డఫోడిల్స్ పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్**

**ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమం**






నివాస్ న్యూస్ ప్రతినిధి

జవానులు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకమని డఫోడిల్స్ (సి.బి.యస్.ఈ) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ అన్నారు. శనివారం నర్సంపేట డోఫోడిల్స్ పాఠశాలలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీరజవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కార్గిల్ విజయ్ దివస్ వేడుకలు చేర్మెన్ చింతల నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమర జవాన్లకు నివాళులు అర్పించి ఈ సందర్భంగా చింతల నరేందర్ మాట్లాడుతూ...కార్గిల్ యుద్ధం మన భారత సైనికుల అసాధారణ ధైర్యానికి చిహ్నమని. దేశాన్ని కాపాడేందుకు వారు చేసిన త్యాగాలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని. ఈ విజయ్ దివస్ అంటే కేవలం ఓ యుద్ధ జయమే కాదు అది దేశభక్తికి నిలువెత్తు నిదర్శనం. యువతలో దేశ ప్రేమ, కర్తవ్య భావన పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు కీలకమని వివరించారు. విద్యార్థులందరికి కార్గిల్ యుద్ధ నేపథ్యం, సైనికుల ప్రాణత్యాగాల గురించి అవగాహన కల్పిస్తూ, దేశాన్ని మించిన ధర్మం లేదని జవానులకు సెల్యూట్ అని అన్నారు.

అనంతరం ఎన్ సి సి విద్యార్థులతో ప్రత్యేక

కార్యక్రమం ఏర్పాటు చేసి అమరుల త్యాగాలను స్మరించుకుంటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులతో చెట్లను నాటి తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ ,డీన్ ఇందుమతి,ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి, శశికల,కిరణ్మయి,ఎన్ సి సి కేర్ టెకర్ వెంకటరత్నం,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగాలకు ఎసరు

**చాప కింద నీరులా ప్రైవేటీకరణ**

**ఉద్యోగ భద్రతపై ముదిరిన మచ్చ**

**చుంచు కుమార్ ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు**



నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 26

తెలంగాణ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ( టి ఎస్ ఆర్ టి సి) నిద్రలోకి జారిపోతుంది. ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ప్రవేశించిన వారు ఇప్పుడు ఔట్సోర్సింగ్ కార్మికులచే తలకిందులైన ఉద్యోగ భద్రతను చూస్తూ ఖాళీ కళ్ళతో మౌనంగా నిలిచారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం, రానున్న పది సంవత్సరాలలో ప్రభుత్వ ఉద్యోగులే అరుదైన దృశ్యంగా మారబోతున్నాయి. ఇందులో ముఖ్యంగా ఆర్టీసీ ఉద్యోగుల పరిస్థితి అత్యంత విషాదంగా మారుతోంది. ప్రస్తుతం టిఎస్ఆర్టిసి లో డ్రైవర్, కండక్టర్ ఉద్యోగాలకు నియామకాలు ఎక్కడా కనిపించకుండా, బదులుగా ఔట్సోర్సింగ్ ద్వారా కార్మికులను నియమిస్తూ, ఒకరికి ఇవ్వాల్సిన జీతాన్ని నలుగురికి పంచుతున్న విధానాన్ని ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. దీని వెనుక ఒక స్పష్టమైన ప్రణాళిక కనిపిస్తోంది %–% ప్రైవేటీకరణ దిశగా సాగేందుకు మార్గం ఏర్పరిచే కుట్ర.

ప్రభుత్వం నడిపే సంస్థలోనే ప్రభుత్వ ఉద్యోగాలు లేవా

ఇది ఒక ప్రశ్న కాదు – ఇది ప్రజా పాలన వ్యవస్థపై ప్రశ్నార్థకం వేసే ఓ హక్కు. అధికారికంగా ఉద్యోగ ప్రకటనలు లేకుండా, చాప కింద నీరులా ప్రైవేటు ఉద్యోగులను నియమిస్తూ, ప్రభుత్వ ఉద్యోగుల పదవులను నిర్వీర్యం చేయడం జరుగుతోందని ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ఘాటుగా విమర్శించారు.

"ఇప్పటికైనా ఆర్టీసీ ఉద్యోగులు కళ్ళు తెరవకపోతే, రేపటి రోజున 'ఆర్టీసీ' అనే ప్రభుత్వ సంస్థ ఉందన్న మాటే గుసగుసలా మిగులుతుంది,"

చుంచు కుమార్, ప్రజాధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు

ఇది కేవలం ఉద్యోగులకే కాదు – ప్రజల ప్రయాణ భద్రతకూ ప్రమాదమే

ఔట్సోర్సింగ్ కార్మికులు తక్కువ జీతాలకు ఎక్కువ పనితో విసుగు చెందుతున్నారు. దీని ప్రభావం బస్సుల నిర్వహణపై, ప్రయాణికుల భద్రతపై పడకుండా ఎలా ఉంటుంది? ఇది ఇకపై ఆర్టీసీ వ్యవస్థ కేవలం పేరుకే ప్రభుత్వ సంస్థగా మిగిలిపోయే ప్రమాదాన్ని సూచిస్తోంది.

జాగ్రత్తగా చూడాలి – కల్లు తెరవాలి

ప్రస్తుతం నిశ్శబ్దంగా ఉన్న ఉద్యోగ సంఘాలు, కార్మికులు, ప్రజలు కలసి స్పందించాల్సిన సమయం ఇది. ప్రభుత్వ ఉద్యోగం అనే పదం విలువ కోల్పోతే, రేపు విద్య, ఆరోగ్య రంగాలూ ఈ దిశగా పోతే ఆశ్చర్యం లేదు

ఇప్పటికైనా స్పష్టత లేకుండా ప్రైవేటీకరణ పథకాలను అమలు చేస్తూ, ప్రజా నిధులతో నడిచే సంస్థను ప్రభుత్వం వెనక్కి తీసుకురావడమంటే ప్రజలకే ద్రోహం

పూర్తి ప్రైవేటీకరణకు ముందు చివరి హెచ్చరిక ఇది

ఆర్టీసీ ఉద్యోగులు, కార్మిక సంఘాలు – ఇప్పటికైనా స్పందించకపోతే, రేపటి తరం ఉద్యోగుల ఆశలపై స్మశాన మౌనం తప్పదు. "ప్రభుత్వ ఉద్యోగం" అనే పదాన్ని చరిత్ర పుస్తకాలకే పరిమితం చేసే విధానాన్ని ఇకనైనా ప్రజలు గుర్తించాలి

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షించుకుందాం

**ముదుమాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్.**




నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ముదుమాల గ్రామం. పచ్చదనంపరిశుభ్రత మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముదుమాల యందు పర్యావరణ కమిటీ సీఈవో క్లబ్ లో గల విద్యార్థుల చేత మొక్కలు నాటారు.. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ మాట్లాడుతూ మొక్కల పెంపకం, సంరక్షణ, బాధ్యతల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం కమిటీ ఇంచర్జ్ శ్రీమతి ఆస్మా నిషాత్ 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఇద్దరు చొప్పున తీసుకుని కమిటీ విధులు, బాధ్యతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, జ్యోతి, పద్మావతమ్మ, వాలంటీర్ శిరీష, పాఠశాల సిబ్బంది యండి సోఫీ,శివమ్మ మరియు మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# కోలా అంజన్ రావు కుటుంబానికి చేయూతనందించిన తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం



నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:

పాల్వంచ పట్టణ పరిధిలోని పాలకోయ తండా నివాసి మున్నూరు కాపు కులస్తుడు కోల అంజన్ రావు కుమారుడు కోలా సాయి చరణ్ 18 సంవత్సరాలు నిన్న అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో ఉన్నదనే విషయాన్ని సంఘ సభ్యులు తోట రామకృష్ణ తెలంగాణ మున్నూరుకాపు పటేల్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన కాంపెల్లి కనకేష్ పటేల్ తమ మున్నూరు కాపు సంఘం యొక్క వాట్సాప్ గ్రూప్ లో ఇట్టి విషయాన్ని తెలియపరచగా గ్రూపు సభ్యులు 64 మంది స్పందించి తమ వంతుగా 72,816/– రూపాయలు విరాళాలు అందించారు. ఇట్టి డబ్బులను ఈరోజు సంఘ సభ్యులు అంజన్ రావు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఆ యొక్క సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఇప్పుడు అంజన్ రావు కుటుంబానికి సహాయం చేసినట్లుగానే గతంలో జగన్నాథపురం గ్రామానికి చెందిన శ్రావణపు పెద్దులు కుటుంబానికి 46203/– రూపాయలు మరియు సోములగూడెం గ్రామానికి చెందిన పెద్దనీటి అనసూర్య కుటుంబానికి 69000/– రూపాయలు తమ సంఘ సభ్యుల ద్వారా విరాళాలు సేకరించి అందించడం జరిగిందని, మున్నూరు కాపు కులస్తులకు ఏమైనా సహాయం అవసరమైతే తెలియపరచగానే సంఘంలోని సభ్యులు స్పందించిన తీరు అద్భుతం అని, విరాళాలు అందించిన మున్నూరు కాపు సోదర, సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఆకుల ఆనంద్, చింతా నాగరాజు, మద్దుల వీర మోహన్ రావు, తోట రామకృష్ణ, బాలినేని సత్యనారాయణ,పూజల ప్రసాద్, అడపా శ్రీను పాల్గొన్నారు.

# ప్రపంచంలో అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ మరోసారి టాప్‌లో నిలిచారు





ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్

జులై 26 మార్నింగ్ కన్సల్ట్ సంస్థ గ్లోబల్ లీడర్ సర్వేలో మరోసారి తన ఆధిక్యాన్ని నిలుపుకున్నారు సర్వేలో ప్రధాని మోదీకి అత్యధిక శాతం మంది మద్దతు ప్రకటించడంలో అప్రూవల్ రేటింగ్స్ ఏకంగా 75 శాతానికి చేరాయి. ఈ ఏడాది జులై 4 నుంచి 10 తేదీల మధ్య సర్వేను నిర్వహించారు. ఈ సర్వేలో ప్రధాని నెం. 1గా నిలవడంపై బీజేపీ సీనియర్ నేత అమిత్ మాల్వీయ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. భారతీయులతో పాటు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజల గౌరవాభిమానాలు చూరగొన్న నేతగా ప్రధాని నిలిచారని అన్నారు. అత్యధిక అనుకూల రేటింగ్స్ కలిగిన నేతగా ఉన్నారంటూ ప్రశంసల్లో ముంచెత్తారు. బలమైన నాయకత్వం, ప్రపంచవ్యాప్తంగా గౌరవాభిమానాలు పొందే నేత సారథ్యంలో భారత్ భద్రంగా ఉందని కామెంట్ చేశారు. సర్వేలో ప్రధాని తర్వాతి స్థానంలో దక్షిణ కొరియా నేత లీ జే మ్యూంగ్ ఉన్నారు. 59 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో రెండో స్థానంలో నిలిచారు. ఆ తరువాతి స్థానాల్లో అర్జెంటీనా నేత జేవియర్ మైలీ (57 శాతం), కెనడా అధినేత మార్క్ కార్నీ (56 శాతం) ఉన్నారు ఇక ఈ జాబితాలో 44 శాతం అప్రూవల్ రేటింగ్స్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎనిమిదో స్థానంలో నిలిచారు

# పిల్లలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు .

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 26 నివాస్ న్యూస్ ప్రతినిధి:– శనివారం షామీర్పేటలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలను తూముకుంట మునిసిపల్ కమిషనర్ జ్యోతి ఇంచార్జ్ డిడబ్ల్యూ శారద కలసి అదనపు కలెక్టర్ సందర్శించారు. పాఠశాలకు ఎంతమంది రోజు హాజరవుతున్నారు, విద్యా బోధన విధానాలనుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు , పిల్లలతో ఆమె ముచ్చటించారు ,భారీగా వర్షాలు కురుస్తున్నందున వ్యాధులు ప్రబలకుండా పిల్లల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారము నాణ్యమైన ఆహారం అందించుటకు రాజీ పడద్దని వారికి సూచించారు, పాఠశాల గదులను, వంటగదిని, పాఠశాల పరిసరాలను కలియ తిరిగి ఆమె పరిశీలించారు. పాఠశాలకు పలు మరమ్మత్తులు నిర్వహించాలని ఉపాధ్యాయులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా , మరమ్మత్తులకు కావలసిన నిధుల కోసం ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. అలాగే పాఠశాల పరిసరాలలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు ఒక గదిని కేటాయించాలని విద్యాశాఖ అధికారులకు అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారులకు సూచించారు , ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు .

# బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలి కేంద్ర మంత్రి జోషికి ఆర్ కృష్ణయ్య వినతి



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

రాంనగర్, జూలై 26 ప్రస్తుత పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనే బీసీ బిల్లును ఆమోదించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి వినతి పత్రం అందజేశారు. బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా ప్రాతిపదికన బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. విద్య, ఉద్యోగాలలో బీసీలకు అవకాశాలు కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు జరిగేలా చూడాలని కేంద్ర మంత్రిని కోరినట్లు ఆర్ కృష్ణయ్య తెలిపారు.


# మిలిటరీ జావాన్ భూమి మింగేశారు




సత్యసాయి జిల్లా నివాస్ న్యూస్ జూలై 26

సత్యసాయి జిల్లా, కొత్త చెరువు తన భూమీ కబ్జా చేశారు అంటు జవాన్ సెల్ఫీ వీడియోలో ఆవేధన. నేను అస్సాంలో డ్యూటీ చేసే సమయంలో కబ్జా. నాకు సెలవలు లేని సమయం చూసి కబ్జా. భూమీ పేపర్లు చూసే నాయ్యం చేయండి. దేశానికి నేను రక్షా ... నా భూమికి ఎవరు రక్షణ లేరు అంటు చేతులు జేడించి వేడుకుంటున్న జవాన్. అస్సాం నుండీ సెల్ఫీ వీడియో విడుదల. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన ... విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్న సత్యసాయి జిల్లా అధికారులు.

# అధ్యాపకుల వేధింపులు - వైద్య విద్యార్థిని ఆత్మహత్య





నివాస్ న్యూస్ ప్రతినిధి

రాజస్థాన్ : ప్రొఫెసర్ల వేధింపులకు మరొకరు బలయ్యారు.. ఇటీవల ఒడిశాలో అధ్యాపకుల వేధింపుల కారణంగా విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మరువక ముందే గ్రేటర్ నోయిడాలోని శారద యూనివర్సిటీలో వేధింపులు తట్టుకోలేక డెంటల్ వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలు మరువక ముందే తాజాగా రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో మరో వైద్య విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. తన చావుకు అధ్యాపకులే కారణం అని సూసైడ్ నోట్‌లో పేర్కొంది. దీంతో పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు.

ఉదయపూర్ మెడికల్ కాలేజీలోని హాస్టల్ గదిలో శ్వేతా సింగ్ అనే విద్యార్థిని ఉరేసుకొని చనిపోయినట్లు శుక్రవారం అధికారులు వెల్లడించారు. గురువారం రాత్రి జమ్మూ కాశ్మీర్‌కు చెందిన బీడీఎస్ చివరి సంవత్సరం చదువుతున్న శ్వేతా సింగ్ ఆత్మహత్య చేసుకుంది. రూమ్మేట్ చూసినప్పుడు ఉరివేసుకున్నట్లు గుర్తించింది. అనంతరం హాస్టల్ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేసింది. అధ్యాపకులు విద్యార్థులను మానసికంగా వేధిస్తున్నారని, సకాలంలో పరీక్షలు నిర్వహించడం లేదని శ్వేతా సింగ్ ఆరోపించిన సూసైడ్ నోట్ దొరికిందని అధికారులు తెలిపారు. దీంతో ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కళాశాల దగ్గర నిరసన ప్రదర్శన నిర్వహించారు. రోడ్డును దిగ్బంధించారు. దీంతో కళాశాల డైరెక్టర్ రంగంలోకి దిగి విద్యార్థులతో చర్చలు జరిపి.. సూసైడ్ నోట్‌లో ఉన్న అధ్యాపకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సాధర ఆహ్వానం




శ్రీమతి బాణోత్ మంగమ్మ గారి సంవత్సర వర్ధంతి సందర్భంగా సంవత్సరీకము మరియు కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించబోతున్నాము. తేదీ: 30-07-2025 (బుధవారం) సమయం: ఉదయం 11:00 గంటలకు స్థలం: మా స్వగృహం చిన్నతండా గ్రామం ఎదులాపురం,ఖమ్మం మీరు కుటుంబ సమేతంగా విచ్చేసి ఆవిడ ఆత్మకు శాంతి చేకూర్చే విధంగా

ఈ కార్యక్రమంలో పాల్గొని మాకు మద్దతుగా

ఉండాలని సాదరంగా ఆహ్వానిస్తున్నాము.

సంప్రదించాల్సిన నంబర్లు:

9848675746, 9705454147

మీ సమాకలనం మాకుఎంతో కీలకం

బాణోత్ కుటుంబ సభ్యులు

# ప్రాణాలు తీసిన ప్రేమ. మహిళా కానిస్టేబుల్ మృతి



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 26**

ఆంధ్రప్రదేశ్ వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ప్రశాంతి (25) ప్రొద్దుటూరు ఆర్టీసీ డిపోలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. చిత్తూరు జిల్లా మార్వాడకు చెందిన వాసుతో కొన్నాళ్ల కిందట ఆమెకు పరిచయం ఏర్పడగా.. అది కాస్త ప్రేమగా మారింది. అంతకుముందే వాసుకు వివాహం జరిగిన విషయాన్ని దాచాడు. ఈ క్రమంలోనే పెళ్లి చేసుకోవాలని ప్రశాంతి అడగగా.. వాసు ముఖం చాటేశాడు. దాంతో ఆమె వాసు ఇంటికి వెళ్లి పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచింది.

# కార్గిల్ విజయ్ దివాస్కు ద్ధానికి నేటికీ 26 ఏళ్లు!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26**

భారత భూభాగాన్ని ఆక్రమించుకొని కుట్ర పన్నిన పాకిస్థాన్ కు మన దేశ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపించింది,ఆపరేషన్ విజయ్,పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రు సేనలను తరిమి కొట్టింది, ఇది జరిగి నేటికీ సరిగ్గా 26 ఏళ్లు పూర్తయింది, కార్గిల్ కొండల నుంచి శ్రత్రు మూకలను తరిమికొట్టిన సందర్భాన్ని పురస్కరించు కుని నేడు 'కార్గిల్ విజయ్ దివస్'ను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటు న్నారు. భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు ఇండి యన్ ఆర్మీ పరాక్రమాన్ని రుచి చూపించిన రోజు ఇది. ఆపరేషన్ విజయ్' పేరిట కార్గిల్ నుంచి యుద్ధభేరి మోగించి శత్రుసేనలను తరిమికొట్టిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటున్నారు. జులై 26 కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు భారత వాయుసేన ఘనంగా నివాళులర్పించింది.

# ఖాతాల్లో జమ కాని గ్యాస్ సబ్సిడీ


**మూడు నెలల నుంచి లబ్ధిదారుల ఎదురుచూపు.టి నొప్పి బ్యాంకుల వద్దకు వెళ్లి ఆరా**




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26**

రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మూడు, నాలుగు మాసాలుగా వంట గ్యాస్ సబ్సిడీ అందడం లేదు. గ్యాస్ డెలివరీ అయిన తర్వాత వారం, పది రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ కావాల్సిన గ్యాస్ సబ్సిడీ జమ కావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. పథకం ఆరంభమైన తర్వాత కొద్ది రోజుల వరకు సబ్సిడీ సొమ్ము జమ అయినప్పటికీ మూడు, నాలుగు మాసాల నుంచి జమ కావడం లేదని చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు గ్యాస్ ఏజెన్సీలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ తమ ఖాతాలను చెక్ చేసుకుంటున్నారు. సబ్సిడీ సొమ్ము జమ కాలేదని చెప్పడంతో నిరాశతో వెనుతిరుగుతున్నారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రకటించింది. ఎన్నికల్లో గెలుపొందిన తర్వాత ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, మహిళా సంఘాల సభ్యులకు నెల నెలా 2,500 రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం, 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకం ఉంది. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకంలో ఒకటైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఆరంభించారు. అలాగే 2023 డిసెంబర్ 28 నుంచి 2024 జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ సభల్లో ఐదు గ్యారంటీ పథకాల అమలు కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అందులో గ్యాస్ సబ్సిడీ కోసం 2,01,996 కుటుంబాలకు చెందిన వాళ్లు దరఖాస్తు చేసుకున్నారు. ఆ తర్వాత గతేడాది మార్చిలో 500 రూపాయలకే వంట గ్యాస్ సబ్సిడీ పథకాన్ని ఆరంభిం చారు. కొన్ని రోజుల పాటు సబ్సిడీ సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, మూడు, నాలుగు నెలల నుంచి సబ్సిడీ సొమ్ము జమ కావడం లేదని చెబుతు న్నారు. ప్రస్తుతం సిలిండర్ ధర 915 రూపాయలు ఉండగా, లబ్ధిదారులు ఆ మొత్తాన్ని చెల్లిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 40.71 రూపాయల వరకు సబ్సిడీ జమ చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 374 రూపాయల సబ్సిడీ జమ చేయాల్సి ఉంది. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారందరికీ సబ్సిడీ గ్యాస్ పథకం వర్తించడం లేదు. ఆన్‌లైన్‌లో సక్రమంగా పేర్లు నమోదు చేయక, ఇతరత్రా ఇబ్బందులు, ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వక పోవడం వల్ల వారికి పథకం వర్తించడం లేదు. ప్రభుత్వం స్పందించి సబ్సిడీ సొమ్మును విడుదల చేసి, పథకం వర్తించని వారికి దరఖాస్తు చేసుకునేందుకు, దరఖాస్తు చేసుకున్న వారికి ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరుతున్నారు. సబ్సిడీ విషయమై 'ఆంధ్రజ్యోతి' డీఎస్‌వో కె శ్రీనాథ్‌ను వివరణ కోరగా గ్యాస్ సబ్సిడీ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అవుతున్నది. ఎంత మందికి జమ అవుతుందనే విషయం తెలియడం లేదు. సబ్సిడీ పడని విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుక వెళతానని పేర్కొన్నారు.

# కాగజ్‌నగర్ రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



**కాగజ్నగర్ నివాస్ న్యూస్ జులై 26**

కాగజ్‌నగర్ పట్టణం సంజీవయ్య కాలనీ సమీపంలోని రైల్వే ట్రాక్ పై శనివారం ఉదయం 3 గంటల సమయంలో సంజీవయ్య కాలనీకి చెందిన టైలర్ ఇగురపు శ్రీనివాస్ (వయసు సుమారు 40) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. కారణాలు తెలియాల్సిఉంది.కేసు విచారణలో కాగజ్‌నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేష్ గౌడ్ ఉన్నారు.శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కాగజ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వివాహిత ఆత్మహత్య

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వివాహిత పురుగుల మందు త్రాగి ఆత్మ హత్యకు పాల్పడి చికిత్స పొందుతూ శనివారం మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఇం దుకు సంబంధించి వివరాల్లోకి వెళ్తే దుమ్ముగూడెం మండలం బట్టిగూడెం గ్రామానికి చెందిన కనితి లలిత చర్ల మండలం బోధినెల్లి గ్రామానికి చెందిన గంగరాజుతో 10 సంవత్సరాల క్రి తం వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలు సంతానము, రెండు సంవత్సరాల క్రితం నుండి భర్తతో గొడవలు జరుగుతుండడంతో గత సంవత్సరం నుండి లలిత తన తల్లితండ్రుల ఇంట్లో ఉంటుంది. ఈక్రమంలో ఈ నెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు తల్లితండ్రులు, తన అక్కలు లలితను భర్త దగ్గరకు వెళ్లమని మందలించారు. భర్త వద్దకు వెళ్లడానికి ఇష్టపడని లలిత మనస్థాపానికి గురై క్షణికావేశంలో పురుగుల మందు తాగిఆత్మ హత్య ప్రయత్నం చేసింది. ఈ విషయాన్ని తల్లితండ్రులు గమనించి హుటాహుటిన భద్రాచలం హాస్పటల్ తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం 22వ తేదీన కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం తెల్లవారుజామున ఆరోగ్య పరిస్థితి విషమించి లలిత మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి తండ్రి మల్లం రాజు దుమ్ముగూడెం స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని అదనపు కలెక్టర్ రాధిక గుప్తా తెలిపారు.






మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జులై, 26నివాస్ న్యూస్ ప్రతినిధి:- శనివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలో మహిళ శక్తి గ్రూపులచే ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాళ్లను మునిసిపల్ కమిషనర్ జ్యోతి తో కలిసి ఆమె సందర్శించి, స్టాళ్లలో ఏర్పాటుచేసిన పలు వంటకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం చేయుటకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందిస్తుందని ఆమె తెలిపారు, ఇందులో భాగంగా మహిళా శక్తి గ్రూపులకు క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని తెలిపారు,

ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు రెయిన్ కోట్లను ఆమె పంపిణీ చేశారు వర్షాకాలం అయినందున పరిశుద్ధ కార్మికులు వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యా శాఖా సంచాలకులు డా. నరేందర్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరీ తో కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 26నివాస్ న్యూస్ ప్రతినిధి:- ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా తీసుకుంటున్న వైద్య చర్యలలో పరివేక్షణ భాగంగా తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యా శాఖా సంచాలకులు డా. నరేందర్ కుమార్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సి. ఉమా గౌరీ తో కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రస్తుత కాలానుగుణ వ్యాధుల పరిస్థితిని సమీక్షించేందుకు ఈ సందర్శన జరిగింది, వైరల్ జ్వర్లు, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలు, అవగాహన కార్యక్రమాలు, ల్యాబ్ సదుపాయాలు, మందుల నిల్వలు మొదలైన అంశాలపై సమీక్ష జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వెక్టర్ బోర్న్ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాధికారి డా. శ్రీదేవి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డా. రామదేవి తదితరులు పాల్గొన్నారు. ప్రజలు స్వచ్ఛతపై దృష్టి సారించాలని, ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యు పిహెచ్ఎస్ సెంటర్లో వర్షం నీరు కురుస్తూ గోడలు మొత్తం నమ్ము రావడం వంటి సమస్యలకు స్లాబ్ పైన టార్పెంట్ షీట్ వేయించినట్లయితే వర్షం నీరు లోపలికి రాకుండా నివారించవచ్చని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు.....





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యు పిహెచ్ఎస్ సెంటర్లో వర్షం నీరు కురుస్తూ గోడలు మొత్తం నమ్ము రావడం వంటి సమస్యలకు స్లాబ్ పైన టార్పెంట్ షీట్ వేయించినట్లయితే వర్షం నీరు లోపలికి రాకుండా నివారించవచ్చని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. శనివారం కూకట్పల్లిలోని యూపీహెచ్ఎస్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎంతమంది ఓపి పేషెంట్లు వస్తారని వారి నమోదు ఏవిధంగా రిజిస్టర్ చేస్తున్నారని ఆన్లైన్లో పరిశీలించారు. మొదటిసారి వచ్చే వారికి రిజిస్ట్రేషన్ కి ఆధార్ నంబర్తో నమోదు చేయడం జరుగుతుందని మెడికల్ ఆఫీసర్ మమత కలెక్టర్కు వివరించారు. పరీక్షలు పేషెంట్లు రెగ్యులర్గా వస్తున్నారా అని సీజనల్ వ్యాధులపై ఫీవర్ సర్వే చేస్తున్నారని డెంగ్యూ పరీక్షలు ఏ విధంగా చేస్తున్నారని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగారు ఇంటికి వెళ్లి టెస్టులు చేస్తున్నామని డెంగ్యూ ఉందని నిర్ధారణ అయితే వారి కుటుంబ సభ్యులందరికీ పరీక్షల నిర్వహిస్తున్నామని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్కు తెలిపారు యూపీహెచ్సీ వెనుక వైపు ప్రహరీ గోడ గేటు అవసరమని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్కు తెలిపారు అవసరమైన మరమ్మత్తులకు సంబంధించిన అంచనావ్యాలు వేసి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సూచించారు ఆసుపత్రిలోని మెడిసిన్ రూమ్ ల్యాబ్ ఎక్స్ రే , సిటి స్కాన్ రూములను కలెక్టర్ పరిశీలించారు. ఈ ఈ పర్యటనలో కూకట్పల్లి ఎమ్మార్వో స్వామి మెడికల్ ఆఫీసర్ మమత సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.....

# రేషన్ కార్డులు,సన్న బియ్యం ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే :సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై.శ్రీనివాస్ రెడ్డి.

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**



కొత్తగూడెం క్లబ్ లో రాష్ట్ర ప్రభుత్వం మంజూరీ చేసిన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,జిల్లా డిస్టిక్ సివిల్ సప్లై ఆఫీసర్ మరియు కొత్తగూడెం తాసిల్దార్, కార్పొరేషన్ కమిషనర్ గార్లు హాజరై రేషన్ కార్డులు మంజూరి పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ హయాంలో ఒక్క పేదవాడికి రేషన్ కార్డు ఇవ్వలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారంగా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మరియు రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు ఎక్కించడంతోపాటుగా దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రవ్యాప్తంగా 99 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం తోపాటు కొత్తగా 10 లక్షల మంది కుటుంబాలకు తెలరేషన్ కార్డులు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదేనని ఆయన ప్రశంసించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒకదాని వెంట ఒకటి అమలు చేస్తూ రాష్ట్రాన్ని ఇటు అభివృద్ధిలో అటు సంక్షేమంలో అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి రాంబాబు, మసూద్,తలుగు అనిల్, బాల ప్రసాద్ పాసి,లక్ష్మణ్ అగర్వాల్,జానీ,రమేష్, వెంకట్,బోస్,మాధవ్, హైమావతి,జోగు.రమాదేవి విద్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ గజపతి రాజ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



గోవా /ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 26

గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారానికి విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు కి మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ ని మంత్రి సత్కరించారు.

# కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నా చంద్రబాబు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జులై 26

ఏపీలో పేదరిక నిర్మూలనకు తాను కూడా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపిన విషయం తెలిసిందే. అయితే కుప్పం నియోజకవర్గంలోనే 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబసభ్యులు కూడా భాగస్వాములు అవుతారని తెలిపారు. ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా.. 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని తెలిపారు.

# గ్రంథాలయాలను వినియోగించి అభ్యసన సామర్థ్యాలను పెంచాలి...



నివాస్ న్యూస్ కొత్తగూడెం

పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా పిల్లల్లో ఆశించిన అభ్యసన సామర్థ్యాలు పెంపొందించవచ్చని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్ అన్నారు. కొత్తగూడెంలోని జిల్లా విద్యా శిక్షణా కేంద్రంలో కాంప్లెక్స్ స్థాయి రిసోర్స్ పర్సన్ లకు పాఠశాలల్లో గ్రంథాలయాల నిర్వహణ మరియు సమర్థవంతమైన వినియోగం అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, పిల్లలలో చదువు పట్ల ఆసక్తిని పెంచడానికి గ్రంథాలయాలు అతి ముఖ్యమైన వనరు అని, వీటిని సమర్థవంతంగా వినియోగిస్తే బహుళ తరగతి బోధన సులభవంతమవుతుందని సూచించారు. పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, వినియోగంతోపాటు గ్రంథాలయాలను సమర్థవంతంగా వినియోగిస్తే పిల్లలు చదివే అలవాటును పెంపొందించమని ఆశించిన అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా పాఠశాలల్లో గ్రంథాలయ నిర్వహణ, పిల్లలతో గ్రంథాలయ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేయటం, గ్రంథాలయ పుస్తకాలను స్థాయి వారీగా వర్గీకరించడం, గ్రంథాలయ నిర్వహణలో పిల్లలు ఉపాధ్యాయులతోపాటు సమాజ భాగస్వామ్యాన్ని కూడా పెంపొందించడం వంటి అంశాలపై వివరణాత్మక సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎస్. రాజశేఖర్, వి. రవికుమార్ లు వ్యవహరించగా జిల్లాలోని 90 కాంప్లెక్స్ ల నుండి 180 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కౌలు రైతు ఆత్మహత్య

ప్రత్తిపాడు (గుంటూరు జిల్లా) : అప్పుల బాధతో కౌలురైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ కేంద్రంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ప్రత్తిపాడుకు చెందిన మరక సత్యనారాయణ (42)తన నాలుగు ఎకరాల సొంత పొలంతో పాటు 26 ఎకరాలు కౌలుకు తీసుకున్నారు. మొత్తం ముప్ఫై ఎకరాల్లో పత్తి, మిర్చి, పొగాకు పంటలు వేశారు. ఆశించిన మేర దిగుబడులు రాకపోవడంతో అప్పులకు వడ్డీల భారం అధికమైంది. అప్పులు తీరే దారికలేక పురుగు మందు తాగిన తర్వాత కుటుంబీకులు విషయం చెప్పారు. వెంటనే వారు ప్రత్తిపాడు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

# ఏపీ పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 26

ఏఓబీ (ఆంధ్ర–ఒడిశా బార్డర్) పరిధిలో స్వాధీనం చేసుకున్న మావోయిస్టు డంప్. ఏకే 47లతో సహా సుమారు 15 వరకు తుపాకులు స్వాధీనం, రాకెట్ లాంఛర్లు, అత్యాధునిక వాకీ టాకీలు, హ్యాండ్ గ్రానైట్లు, ఇతర వైర్లు, పేలుడు పదార్థాలు లొంగిపోయిన ఇద్దరు మావోయిస్టులు.. కృష్ణాజిల్లాకు చెందిన అరుణ అలియాస్ విమల అలియాస్ సరిత విజయవాడకు చెందిన రామకృష్ణ అలియాస్ కమలేష్ డిప్యూటీ కమాండర్ ఆఫ్ మావోయిస్టుగా ఉన్న అరుణ...

# భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం కోసం మొక్కలు నాటాలి: ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్



నివాస్ న్యూస్ పాల్వంచ


భావితరాలకు స్వచ్ఛమైన నీరు,గాలి,ఆహారం లభించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ కోరారు.స్వచ్ఛ మైన, ఆహ్లాదరకమైన వాతావరణం కోసం నాటిన ప్రతి మొక్కను కాపాడు కోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలన్నారు. భూ మండలంపై కాలుష్యాన్ని తగ్గించేందుకు,ప్రాణవాయువు శాతాన్ని పెంచేందుకు,వర్షాలు పడేందుకు,విపత్తుల సమయంలో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని విద్యార్థులు పాల్గొన్నారు

# పాడి కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు




నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా కృష్ణా మండలం.సీఎం రేవంత్పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా కృష్ణలోని పీఎస్లో ఆయనపై కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ్ మాట్లాడుతూ.. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇలా మాట్లాడటం సరికాదన్నారు. షేక్ సర్ఫరాజ్, పల్లె సురేశ్, సంతోశ్, సిద్రం, ఈరన్న కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# మాల్దీవుల స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ప్రధాని



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

ప్రధాని నరేంద్ర మోదీ మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాల్దీవుల రాజధాని మాలేలోని రిపబ్లిక్ స్క్వేర్‌లో మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. ఆ దేశానికి రెండ్రోజుల పర్యటనలో భాగంగా వెళ్లిన ప్రధాని మోదీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జుతో కలిసి మోదీ తిలకించారు.

# లోటు నుంచి సాధారణం దిశగా

## ఊరట కలిగిస్తున్న వర్షాలు
## ప్రస్తుతం సాధారణ స్థితికి చేరిన సగటు వర్షపాతం
## మరో రెండ్రోజులు మోస్తరు వర్షాలు
## నేలాఖరు వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలకు అవకాశంఐఎండీ

హైదరాబాద్ నివాస్ న్యూస్

జులై 26 హైదరాబాద్ నైరుతి వర్షాలు జోరందుకున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వానలు రైతాంగానికి ఊరటనిస్తున్నాయి. సీజన్ ప్రారంభం నుంచి దాదాపు నెలన్నర పాటు తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా..ఇప్పుడిప్పుడే కురుస్తున్న వానలు సాగు పనులకు కాస్త ఊతమిస్తున్నాయి. వర్షపాత గణాంకాలు లోటు నుంచి సాధారణ స్థితికి చేరుకుంటున్నాయి.



నైరుతి రుతుపవనాల సీజన్‌లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 31.48 సెంటీమీటర్ల సాధారణ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, శుక్రవారం నాటికి 30.48 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా వర్షపాతాన్ని పరిశీలిస్తే.. 3 శాతం లోటు ఉంది. శనివారం ఉదయంకల్లా గణాంకాలు లోటు నుంచి సాధారణాన్ని చేరుకుంటాయని, నెలాఖరుకల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఆశాజనకంగా వర్షపాత గణాంకాలుంటాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

12 జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువగా...

12 జిల్లాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్‌లో సాధారణం కంటే 40 శాతం అధికంగా వర్షాలు కురిశాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 34 శాతం, రంగారెడ్డి జిల్లాలో 24 శాతం, నారాయణపేటలో 14 శాతం, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 13 శాతం అధిక వర్షాలు కురిశాయి. భద్రాద్రి కొత్తగూడెం, మహబుబాబాద్, వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, వనపర్తి, ఖమ్మం, ములుగు జిల్లాల్లో కూడా సాధారణం కంటే అధిక వర్షాలు కురిశాయి.

మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఇంకా వర్షపాతం గణాంకాలు లోటులోనే ఉన్నాయి. మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతానికి కాస్త సమీపానికి వచ్చాయి.

తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

వాయువ్య బంగాళాఖాతం, దాని పరిసరాల్లోని పశ్చిమబెంగాల్ తీరం, బంగ్లాదేశ్ ప్రాంతంలో వాయుగుండం కేంద్రీకృతమైనట్టు వాతావరణ శాఖ తెలిపింది. మరోవైపు ఈశాన్య అరేబియన్ సముద్ర ప్రాంతం నుంచి మహారాష్ట్ర మీదుగా ఉత్తర ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఇది సముద్రమట్టం నుంచి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉన్నట్టు వివరించింది దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల తేలికపాటి వర్షాలు, ఉత్తర ప్రాంత జిల్లాల్లోని కొన్నిచోట్ల మోస్తరు వర్షాలు, ఒకట్రెండు చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశముంది.

# ప్రభుత్వాలు మారిన రోడ్ల పరిస్థితులు మారడం లేదని రోడ్డుపై నిరసన తెలిపిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి





హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

భారతీయ జనతా పార్టీ పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల అధ్యక్షులు కావలి వీరేశం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా ఇక్కడ చిన్న కంజర్ల పెద్దకంచెర్ల శివానగర్ మీదుగా దౌల్తాబాద్ మరియు జిన్నారం వెల్లు ప్రధాన రహదారి గత ఆరేడు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోవడం లేదు ఆ రోడ్డును వెంటనే వేయాలని నిరసన తెలియజేయడం జరిగింది సంగారెడ్డి జిల్లా రథసారథి గోదావరి అంజిరెడ్డి సమక్షంలో నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి జిల్లా నాయకులు

అల్లం రాజిరెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి జిన్నారం పటాన్చెరు మండలాల బిజెపి నాయకులు కార్యకర్తలు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# సింగపూర్ పర్యటన గురించి ఎక్స్లో తెలిపిన సీఎం చంద్రబాబు.



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 26

తెలుగువారి వృద్ధిలో విలువైన భాగస్వాముల్లో సింగపూర్ ఒకటి ఇవాళ రాత్రి సింగపూర్ పర్యటనకు బయలుదేరుతున్నా.. సింగపూర్‌లో కీలక సమావేశాల కోసం ఎదురు చూస్తున్నా. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి..రేపు సింగపూర్‌లో మంత్రులు, పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో చర్చిస్తా ఆసియాలో అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో సింగపూర్ ఒకటి.

బ్రాండ్ ఏపీ ప్రోత్సహాకానికి సింగపూర్ పర్యటన మంచి అవకాశం సీఎం చంద్రబాబు

# దర్యాప్తు దశలో ఏమీ చెప్పలేం

కడప అర్బన్ :నివాస్ న్యూస్ ప్రతినిధి గండికోటలో జరిగిన బాలిక హత్య కేసు దర్యాప్తు దశలో ఉన్నందున ఇప్పుడే ఏమీ చెప్పలేమని, వీలైనంత తొందరగా కేసు ఛేదిస్తామని కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ తెలిపారు. దర్యాప్తునకు ఇంకాస్త సమయం పడుతుందని చెప్పారు. కడపలో మీడియాతో ఆయన మాట్లాడుతూ సెల్‌టవర్ ఆధారంగా 350 మందిని గుర్తించామని తెలిపారు. ఘటన జరిగిన రోజు పక్కనే ఉన్న గ్రామంలో ఒక జాతర జరిగిందని చెప్పారు. రెండు సెల్‌టవర్లు ఒకే ప్రాంతంలో ఉండడంతో ఆ ప్రాంతంలో ఉన్న 300 మందిని విచారించామని, మిగిలిన 50 మందిని విచారించాల్సి ఉందన్నారు. పది రోజులుగా పది మంది అధికారులు ఇదే కేసు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. గండికోట ప్రాంతంలో



మైనర్లకు గదులు ఇవ్వకూడదని స్ట్రిక్ట్‌గా చెప్పామని తెలిపారు. టూరిస్ట్ అవుట్ పోస్ట్‌లో ప్రతిరోజూ తనిఖీలు ఉంటాయని చెప్పారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో - పౌష్టికాహారం పంపిణీ





నరసరావుపేట నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై 26:పల్నాడు జిల్లా నరసరావుపేట స్థానిక చంద్రబాబు నాయుడు కాలనీ ఉన్న కమ్యూనిటీ హాల్ లో శనివారం నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ మేకల సునీత,నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మొహిద్దిన్, డిస్టిక్ 3150 ఫాస్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, సెక్రెటరీ భవనం మునీందర్ రెడ్డి,పాస్ట్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు సుమిత్ర కుమార్,రోటరీ క్లబ్ డైరెక్టర్ ఎస్.కె.జిలాని మాలిక్,లింగ ఆంజనేయులు,రోటేరియన్ తాళ్ల ఉమాదేవి,నరసరావుపేట అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ బి.మాణిక్యాలరావు,సూపర్వైజర్స్ జోజమ్మ,గౌసియా, అంగన్వాడి టీచర్స్ వేముల పద్మావతి,ఎం యశోద,కే పద్మావతి,ఒకటో వార్డు సభ్యులు విష్ణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గర్భిణీ లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హాస్పిటల్ లో డెలివరీ,మంచి పౌష్టికాహారం,తగినంత విశ్రాంతి,రెగ్యులర్ చెక్ అప్స్ చేయించుకోవాలని,బాలింతలు ప్రసవం తర్వాత తమ ఆరోగ్యం, బిడ్డ ఆరోగ్యం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలనీ,ముఖ్యమైనవి పోషకాహారం తీసుకోవడం,విశ్రాంతి తీసుకోవడం,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, మానసిక ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవడం, వైద్యుల సలహాలు పాటించడం వంటివి చేయాలని,సమతుల్యమైన ఆహారం చాలా ముఖ్యం అని, అవి పాలు,గుడ్లు,పండ్లు,కూరగాయలు,తృణధాన్యాలు వంటివి తీసుకోవాలనీ,ఇవి తల్లికి,బిడ్డకు అవసరమైన పోషకాలను అందిస్తాయనీ,ప్రసవం తర్వాత తగినంత విశ్రాంతి తీసుకోవడం చాలా ముఖ్యం అని,తల్లి అలసట లేకుండా చూసుకోవాలనీ,వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలనీ, చేతు లు శుభ్రంగా కడుక్కోవడం,చేయాలనీ,మానసిక ఆరోగ్యంగా ఉండాలని,ప్రసవానంతర డిప్రెషన్ రాకుండా జాగ్రత్త పడాలనీ,దీనికోసం కుటుంబ సభ్యులు,స్నేహితులు సహాయం తీసుకోవాలనీ, వైద్యుల సలహాలు, వారు సూచించిన మందులను సకాలంలో వేసుకోవాలనీ,రెగ్యులర్ చెకప్ లకు వెళ్ళాలనీ,బాలింతలకు చలికాలంలో వెచ్చగా ఉండేలా చూసుకోవాలనీ, శరీరానికి ఎక్కువ ఒత్తిడి పెట్టే పనులు చేయకూడదనీ,తీవ్రమైన దుర్వాసన వచ్చే పదార్థాలకు దూరంగా ఉండాలనీ, బరువులు ఎత్తడం, ఎక్కువ సేపు నిలబడటం వంటివి చేయకూడదనీ, డాక్టర్లను సంప్రదించకుండా మందులు వాడకూడదనీ,పాలు పట్టేటప్పుడు,బిడ్డకు ఆహారం పెట్టేటప్పుడు పరిశుభ్రత పాటించాలనీ,బాలింతలు ఎక్కువ నీరు త్రాగాలనీ,వారానికి ఒకసారి తలస్నానం చేయాలనీ,నెలసరి రాగానే వైద్యులను సంప్రదించాలనీ,వైద్యపరమైన సలహాలు,రోగ నిర్ధారణ కోసం,వైద్య నిపుణులను సంప్రదించాలని,బాలింతలు కోలుకోవడాని,బాలింతల్లో పాలు బాగా పడాలన్నా పోషకాహారం తీసుకోవడం తప్పనిసరి అని,నువ్వులు,మెంతులు,మెంతి ఆకులు,వెల్లుల్లి,మునక్కాడలు,ఆకుకూరలు, క్యారట్స్,బీట్రూట్, బీన్స్, పప్పులు,శరీరానికి 8 నుంచి 10గంటల విశ్రాంతి అవసరం అని, సిజేరియన్ జరిగితే మరింత జాగ్రత్తగా ఉండాలని,అలాగే కొన్ని రకాల యాంటీ బయోటిక్స్,పెయిన్ కిల్లర్స్?కు దూరంగా ఉండాలని,బాలింతలకి పాలు పడడానికి లిక్విడ్స్ కూడా అవసరం అని,డీహైడ్రేట్ అవ్వకుండా ఉండాలంటే కూడా లిక్విడ్స్ కావాలనీ,అందుకే, నీటితో పాటూ జ్యూసులు,సూప్స్,పాలు,మజ్జిగ వంటివి బాగా తోడ్పడతాయనీ, ప్రభుత్వం వారు ఇచ్చే పౌష్టికాహారం ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని,శనగలు,శనగగుళు ,,బెల్లం,బిస్కెట్స్,ప్రోటీన్ పౌడర్,ఫ్రూట్స్,ఈ ఐటమ్స్ కలిగిన క్లాత్ బ్యాగ్ లో 50మందికి అందజేయటం జరిగిందని పేర్కొన్నారు.

# రైతులకు మెరుగైన సేవలు అందించాలి

మామిడికుదురు :నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 26: నూతన ఒరవడితో రైతులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా మార్కెట్ కమిటీకి నూతన పాలకవర్గం తగిన గుర్తింపు తీసుకురావాలని ఎంఎల్ఏ గిడ్డి సత్యనారాయణ కోరారు. నగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శనివారం ఏఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ డైరెక్టర్లు అంతా రైతుల దీర్ఘకాల సమస్యలు గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేసుకోని వాటి పరిష్కారానికి కృషి చేసి మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యదర్శి జి. ప్రదీప్ మే, జూన్ నెలల ఆదాయ వ్యయాలు వివరించారు. ఛైర్మన్ లక్ష్మి మాట్లాడుతూ అధికారులు, డైరెక్టర్లు, రైతులు సలహాలు, సూచనలతో మెరుగైన సేవలందిస్తామన్నారు. మార్కెట్ కమిటీ ప్రధాన కార్యాలయం ఉత్తరం వైపు ప్రహరీ నిర్మాణం, సిసి రోడ్లను ఆనుకుని ఉన్నస్థలం గ్రావెల్ ఫిల్లింగ్ చేయుట, సైకిల్ షెడ్ నిర్మాణం, విద్యుత్ స్తంభాలు మరమ్మతులు చేసి మార్కెట్ యార్డ్ చుట్టూ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయుటకు సమావేశం తీర్మానించడమైయినది.



# మానవతావాది పద్మశ్రీ మందకృష్ణమాదిగ

## హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో ప్యాంక్రియాస్ ప్రాబ్లం తో హైద్రాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ యువ డాక్టర్ రవికుమార్. మృతి చెందారు

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 26

ఇప్పటికే 25 లక్షల రూపాయలు చెల్లించగా ఇంకా మరో 15 లక్షల రూపాయలు చెల్లిస్తేనే డెడ్ బాడీని బయటకు ఇస్తామని హాస్పటల్ యాజమాన్యం ఒత్తిడి చేయడం జరిగింది. ఈ విషయం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కప్పర ప్రసాద రావు దృష్టికి రాగా దాన్ని మందకృష్ణ మాదిగ కి ఈ విషయాన్ని ఫోను ద్వారా తెలుపి సహకరించమని కోరిన. వెంటనే స్పందించిమంద క్రిష్ణ మాదిగ లాల్ హైద్రాబాద్ లో అందుబాటులో లేకపోయినప్పటికీ సహృదయంతో స్పందించి వెంటనే ఎం ఎస్ పి. హైదరాబాద్ నగర అధ్యక్షులు తగరం నరసింహరావు ని హాస్పిటల్ కు పంపించారు అక్కడ కిమ్స్ యాజమాన్యంతో తగరం నర్సింహరావు మాట్లాడి బ్యాలెన్స్ కట్టాలని చెప్పిన 15 లక్షలు మాఫీ చేయించడంతోపాటు చికిత్స కోసం కట్టిన రూపాయల నుండి 5 లక్షల రూపాయలు ఇప్పించి ఆ కుటుంబానికి కొండంత అండగా నిలిచారు ఆయన ఎవరో తెలువదు అయినా సహాయం చేయాలని తపన ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచింది ఈ ఘటన చూస్తుంటే ప్రజల కోసం పనిచేస్తున్న ఇలాంటి నాయకులకు ప్రజలకు ఎంత ఎంతలా సహాయ పడాలని తపన ఉందో అర్థమవుతుంది చిన్న ఫోన్ కాల్ కావచ్చు కానీ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పక్షాన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు









# బల్క్ డ్రగ్ పార్క్‌కు భూములివ్వం

నివాస్ న్యూస్ ప్రతినిధి

నక్కపల్లి (అనకాపల్లి):బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటుకు భూములిచ్చేది లేదనిఅనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం జానకయ్యపేట రైతులు స్పష్టం చేశారు. నక్కపల్లి మండలం సిహెచ్.లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోని జానకయ్యపేట గ్రామానికి చెందిన రైతుల నుండి 191.77 ఎకరాల జిరాయితీ భూమిని బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు కోసం అదనంగా భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం మే 27న 6ఎ నోటీసును పత్రికలలో ప్రకటన రూపంలో జారీ చేసింది. ఈ భూసేకరణను వ్యతిరేకిస్తూ ఆ గ్రామానికి చెందిన రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్ద శనివారం ఆందోళన చేపట్టారు. బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తూ, భూసేకరణపై అభ్యంతరం తెలియజేస్తూ అభ్యంతర పత్రాలను తహశీల్దార్ నరసింహమూర్తికి అందజేశారు. వారికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైసిపి మండల అధ్యక్షులు శీరం నరసింహమూర్తి సంఘీభావం తెలిపి మాట్లాడారు. జానకయ్యపేటలో చిన్న, సన్నకారు రైతులు భూమిని నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని, కొంతమంది గొర్రెలు, మేకలనుఈ భూముల్లో మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు కోసం రైతుల నుండి ఈ భూములను తీసుకుంటే వారంతా జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకొని అదనపు భూసేకరణ ఆపాలని, నోటీసును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులుతమభూములుఇవ్వబోమని అభ్యంతరాలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ఆగస్టు 6న బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తోందన్నారు.




# పెళ్లి వార్తలపై నిత్యా మీనన్ వింత రియాక్షన్




అలా మొదలైంది అంటూ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిత్యా మీనన్ అతి త్వరలో మలయాళ నటుడితో ఏడు అడుగులు నడవబోతుంది. వీరిద్దరు కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరి ప్రేమకు ఇరువైపుల పెద్దల నుండి అంగీకారం లభించింది. దాంతో పెళ్లికి సిద్ధం అయ్యారు అంటూ పుకార్లు పెద్ద ఎత్తున షికారు చేస్తున్నాయి. సోషల్ మీడియాలో మరియు మెయిన్ స్ట్రీమ్ మీడియాల్లో కూడా నిత్యా మీనన్ పెళ్లి గురించి పెద్ద ఎత్తున వార్తలు వచ్చిన నేపథ్యంలో అంతా నిజమే అనుకొని ఏకంగా శుభాకాంక్షలు తెలియజేయడం తో పాటు.. ఆ మలయాళ హీరో ఎవరై ఉంటారా అంటూ గూగుల్ చేస్తున్నారు. నిత్యా మీనన్ పెళ్లి తర్వాత సినిమాలు చేస్తుందా లేదా అనే చర్చ కూడా మొదలు అయ్యింది. ఈ సమయంలో ఆపండ్రోయ్ అంటూ నిత్యా మీనన్ రియాక్షన్ ఇచ్చింది. నాకు తెలియకుండానే నా పెళ్లి చేస్తున్నారా.. మీడియా నిజానిజాలు తెలుసుకుని కథనాలు ప్రసారం చేయాలి. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు ప్రచారం చేస్తారా? పెళ్లి వార్తలు పూర్తిగా అవాస్తవం. పెళ్లి గురించి ప్రస్తుతానికి ఎలాంటి ఆలోచన లేదని నిత్యా మీనన్ క్లారిటీ ఇచ్చేసింది. నిప్పు లేనిదే పొగ రాదు అంటారు.. మరి నిత్యా మీనన్ కు ఆ హీరో తో ఎలాంటి వ్యవహారం లేకుంటే ఎందుకు పెళ్లి వరకు పుకార్లు వచ్చాయి అనేది కొందరి అనుమానం. ఆ విషయమై నిత్యా మీనన్ మాత్రం స్పందించలేదు. పెళ్లి వార్తలను కొట్టి పారేసిన ఈ అమ్మడు ప్రస్తుతానికి ప్రేమలో కూడా లేను అన్నట్లుగా పేర్కొంది. తెలుగు తో పాటు తమిళం.. మలయాళంలో కూడా ఒకప్పుడు ఫుల్ బిజీగా ఉన్న నిత్యా ఇప్పుడు మాత్రం కాస్త డల్ అయ్యింది. అందుకే పెళ్లి వార్తలు వచ్చాయని అంటున్నారు. నిత్యా మీనన్ తెలుగు లో భీమ్లా నాయక్ సినిమా చేసింది. ప్రస్తుతానికి ఒక లేడీ ఓరియంటెడ్ సినిమాను ఈమె చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# నిధి ఎక్కడ?.. నభా ఏమైపోయింది?

టాలీవుడ్ తెరకి నిధి అగర్వాల్ .. నభా నటేశ్ ఒకే సమయంలో పరిచయమయ్యారు. నిధి చక్కని కనుముక్కుతీరుతో ఆకట్టుకుంది. 'సవ్యసాచి'లో నిధిని చూసినవాళ్లంతా ఈ మధ్య కాలంలో ఇలాంటి పిల్ల ఇండస్ట్రీకి రాలేదని అనుకున్నారు. దొండ పండులాంటి ఈ పిల్లకి ఢోకా లేదని చెప్పుకున్నారు. ఆ తరువాత చేసిన 'మిస్టర్ మజ్ను' సినిమా కూడా సరిగ్గా ఆడలేదు. అయినా ఏకంగా పూరి సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది. ఇక మరో వైపున 'నన్ను దోచుకుందువటే' సినిమాతో తెలుగు తెరకి పరిచయమైన నభా కూడా అటు ఇటు తిరిగి 'ఇస్మార్ట్ శంకర్' ప్రాజెక్టులోకి వచ్చింది. నిధి చూస్తేనేమో సన్నజాజి కి కాస్త ఇటుగా .. సంపెంగకి కాస్త అటుగా అనిపిస్తుంది. ఇక నభా విషయానికి వస్తే చామంతికి .. ముద్దబంతికి అటు ఇటుగా కనిపిస్తుంది. ఇద్దరూ ఈ సినిమాలో అందాలు ఆరబోయడానికి వెనుకాడలేదు .. మొహమాటపడలేదు. ఈ సినిమాలోని మాస్ సాంగ్స్ లో ఈ ఇద్దరూ కలిసి చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర భారీ హిట్ ను నమోదు చేయడంతో ఇక ఈ భామలను పట్టుకోవడం కష్టమే అనుకున్నారు. అవకాశాలన్నీ ఈ అందాల భామల చుట్టూనే ప్రదక్షిణం చేస్తాయని





భావించారు. అయితే ఈ ఇద్దరి భామల్లో నిధి అంత స్పీడ్ చూపించలేదు. కోలీవుడ్ వైపు చూస్తూనే తెలుగులో 'హీరో' అనే ఒక సినిమా చేసింది. ఒక వైపున పవన్ కల్యాణ్ తో చేస్తున్న 'హరిహర వీరమల్లు' సినిమా సెట్స్ పై ఉండగానే ఆమె ఒక కొత్త హీరోతో సినిమా చేయడం ఆమెకే చెల్లింది. ఆ సినిమా ఆమె కెరియర్ కి ఏమైనా హెల్ప్ అయిందా అంటే అదీ లేదు. పోనీ ఈ సినిమా తరువాతైనా మిగతా ప్రాజెక్టులు ఏమైనా లైన్లో పెట్టిందా అంటే అదీ లేదు. ఇంత అందం పెట్టుకుని ఇంటి పట్టున కూర్చోవడం కూడా ఆమెకే చెల్లింది. ఇక నభా విషయానికి వస్తే .. అవకాశాలను ఎంత ఫాస్టుగా అందుకోవచ్చునో చూపించింది. 'డిస్కోరాజా' .. 'సోలో బ్రతుకే సో బెటర్' .. 'అల్లుడు అదుర్స్' .. 'మాస్ట్రో' సినిమాలను చకచకా చేసేస్తూ వెళ్లింది. అయితే ఈ సినిమాలన్నీ ఒక దాని తరువాత ఒకటిగా వచ్చాయి.. పోయాయి. సక్సెస్ లు మాత్రం ఎక్కడో ఏదో తట్టుకుని ఆగిపోయాయి. ఆ తరువాత నుంచి నభాకి కూడా అవకాశాలు లేవు. నిదానమే ప్రధానమన్నట్టుగా ఉన్న నిధి పరిస్థితి .. ఆలస్యం అమృతం విషం అన్నట్టుగా దూకుడుగా వెళ్లిన నభా పరిస్థితి ఒకేలా ఉంది. అందుకే అంటారు.. కొత్త కథానాయికలు వచ్చేలోగా కొంతైనా వెనకేసుకోవాలని!

# నివేదా థామస్ గ్యాప్ తీసుకుందా? లేక వచ్చిందా?

నివేదా థామస్.. ఈ డింపుల్ సుందరి గురించి ప్రత్యేకమైన పరిచయాలు అవసరం లేదు. కేరళలో పుట్టిన ఈ అందాల భామ.. మలయాళ చిత్రంతో బాలనటిగా తన కెరీర్ని స్టార్ట్ చేసి ఆ తర్వాత హీరోయిన్ గా మారింది. న్యాచురల్ స్టార్ నాని హీరోగా తెరకెక్కిన జెంటిల్ మేన్ మూవీతో టాలీవుడ్ లోకి అడుగు పెట్టింది. తొలి సినిమాతోనే తన అందం అభినయం అంతకు మించిన టాలెంట్ తో ప్రేక్షకులను కట్టిపడేసిన నివేదా థామస్.. ఆపై తెలుగులో వరుస అవకాశాలను అందిపుచ్చుకుంది. ఈ క్రమంలోనే నిన్ను కోరి జై లవకుశ 118 బ్రోచేవారెవరురా వంటి హిట్ చిత్రాలను ఖాతాలో వేసుకుంది. మరోవైపు తమిళ మలయాళ భాషల్లోనూ నటించిన నివేదా.. గత కొంత కాలం నుండి చాలా సైలెంట్ గా ఉంటోంది. సోషల్ మీడియాలో తప్పా సినిమాల్లో కనిపించడం లేదు. ఈమె నుండి చివరిగా



వచ్చిన చిత్రం వకీల్ సాబ్ . పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా వేణు శ్రీరామ్ దర్శకత్వంలో వచ్చిన కోర్ట్ డ్రామా మూవీ ఇది. బాలీవుడ్ లో అమితాబ్ బచ్చన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన పింక్ సినిమాకు రీమేక్ గా వకీల్ సాబ్ ను రూపొందించారు. ఇందులో నివేదా థామస్ తో పాటు అంజలి అనన్య నాగళ్ల కీలక పాత్రలను పోషించారు. 2021లో విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్ గా నిలిచింది. అలాగే ఇందులో వేముల పల్లవిగా నటించిన నివేదా థామస్ కు విమర్శకుల ప్రశంసలు దక్కాయి.

నివాస్ న్యూస్

# ఘాటుగా వడ్డిస్తున్నా టూ లేట్ అమ్మడూ



ఉత్తరాది బ్యూటీ సిద్ధిక శర్మ పరిచయం అవసరం లేదు. నాని - కృష్ణవంశీ కాంబో తెరకెక్కించిన 'పైసా'లో హాటీగా మురిపించింది ఈ బ్యూటీ. నాక్కూడా ప్రకాష్ అంటే ఇష్టం... హీ ఈజ్ స్వీట్ హార్ట్!! అంటూ వచ్చీ రాని తెలుగు మాట్లాడి తెగ కవ్వించిన ఈ బ్యూటీ పైసా ఫ్లాపవ్వడంతో ఐపు లేకుండా పోయింది. టాలీవుడ్ కలలన్నీ మొదటి ప్రయత్నమే ఆవిరైపోవడంతో ఇక ముంబై పలాయనం చిత్తగించింది. అయితే అప్పుడు మిస్సయిన సిద్ధిక సోషల్ మీడియాల్లో మాత్రం ఫ్యాన్స్ కి టచ్ లోనే ఉంది. నిరంతరం ఈ భామ బికినీ బీచ్ ఫోటోలతో టచ్ లోనే ఉంటుంది. అందాల్ని ఆరాంగా తెరనిండుగా పరిచేసేందుకు ఏమాత్రం అభ్యంతరం చెప్పని ఈ ఉత్తరాది భామ లేటెస్ట్ ఫోటో షూట్ యూత్ వాట్సాపుల్లో.. సోషల్ మాధ్యమాల్లో జోరుగా వైరలవుతోంది. తాజాగా సిద్ధిక టాప్ లెస్ ఫోటోలు దుమారం రేపుతున్నాయి. తాజా ఫోటోషూట్ వీక్షించాక.. యూత్ చెలరేగుతోంది. ఏట వాలుగా అందాల వలలు విసురుతోంది! అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఉత్తరాది పరిశ్రమలో సిద్ధికకు సరైన ఆఫర్లు లేవు. దీంతో ఇటు దక్షిణాదిపైనే పూర్తిగా దృష్టి సారించింది. జాబీ మ్యూజిక్ ఆల్బమ్ లతో లైమ్ లైట్ లోకి వచ్చి మోడలింగ్ లో బిజీ అయ్యాక అందరు భామల్లానే ఈ బ్యూటీ కూడా టాలీవుడ్ పై గురి పెట్టింది.